మొక్కల వ్యాధులు

1. మొక్కల వ్యాధుల అధ్యయనాన్ని ఏమంటారు?

జ. వృక్ష వ్యాధి శాస్త్రం(ఫైటోపెథాలజీ)

2. వరిలో బ్లయిట్ తెగులుని(ఎండుతెగులు) కలుగజేసే సూక్ష్మజీవులు?

జ. బ్యాక్టీరియా

3. ఏ వ్యాధి సోకితే వరి ఆకుల్లో పొడవైన పసుపు (లేక) గడ్డి రంగు గీతలుంటాయి?

జ. ఎండు తెగులు

4. వరి పంట కాలిన మాదిరిగా కనబడేట్లు చేసే వ్యాధి?

జ. వరిబ్లయిట్ తెగులు

5. కాండం, ఆకులు తెల్లటి బూజుతో కప్పి ఉంటే, ఆమొక్కకు వచ్చిన వ్యాధి?

జ. అగ్గితెగులు

6. అగ్గితెగులు వ్యాధిని కలుగజేసే సూక్ష్మజీవులు?

జ. శిలీంధ్రాలు

7. వ్యాధిని కలుగజేసే జీవులను ఏమంటారు?

జ. వ్యాధిజనకాలు

8. గోధుమలో వచ్చే ముఖ్యమైన శిలీంధ్రపు వ్యాధి?

జ. కుంకుమ తెగులు

9. చెరుకు పంటలో వచ్చే వ్యాధి?

జ. ఎర్రకుళ్లు తెగులు

10. తిక్కా తెగులు లేదా ఆకుమచ్చ తెగులు ఏ పంటకు వస్తుంది?

జ. వేరుశనగ పంటకు

11. కుంకుమ తెగులు ఏ పంటకు వ్యాపిస్తుంది?

జ. గోధుమ

12. బాక్టీరియోపాజ్ అంటే?

జ. బాక్టీరియమ్ వినాశకం

13. వైరస్‌ల అధ్యయనాన్ని ఏమంటారు?

జ. వైరాలజీ

14. ఏ పుష్పాల్లో వైరస్ వ్యాధి సోకడం వల్ల అందమైన రంగుల తీరులు కనిపిస్తాయి?

జ. తులిప్ పుష్పాల్లో

15. వ్యాధి సోకిన భాగాల్లో కణజాలం మరణించి మచ్చలుగా కన్పించడాన్ని ఏమంటారు?

జ. క్షయ కణజాలం(నెక్రోసిస్)

16. వైరస్ వ్యాప్తికి వాహకాలు?

జ. మొక్కల రసాన్ని పీల్చే కీటకాలు

17. వైరస్‌పై కవచం ఏ పదార్థంతో చేసి ఉంటుంది?

జ. ప్రోటీన్స్

18. ఆకుల్లో మొజయిక్ నేల వంటి రంగులు ఏ వ్యాధిలో కనిపిస్తాయి?

జ. పసుపుతెలుపు మచ్చలు కలుగజేసే వైరస్ వ్యాధి

మంచి లక్షణాలున్న మొక్కల్లో మార్పిడి చేసే పద్ధతులు

19. మంచి లక్షణాలను మొక్కల్లోకి మార్పిడిచేసి పంటలను అభివృద్ధి చేయడానికి ఉపయోగించే పద్ధతి?

జ. వరణం

20. పురాతన కాలంనుంచి పంట అభివృద్ధికి అవలంబించే పద్ధతి?

జ. విశాలావరణం

21. అనేక మొక్కల సమూహం నుంచి కావాల్సిన మంచి లక్షణాలుగల మొక్కల విత్తనాలను ఎంచి వాటిని పంటకు ఉపయోగించే పద్ధతి?

జ. విశాల వరణం

22. కావాల్సిన మంచి లక్షణాలుగల మొక్కలను స్వచ్ఛమైన జాతిమొక్కలు ఉద్భవించేవరకు సంపర్కం ద్వారా సేకరించే పద్ధతి?

జ. వంశావళి పద్ధతి

23. పంటను అభివృద్ధి చేయడానికి ఉపయోగించే సామాన్య పద్ధతి?

జ. సంకరణ పద్ధతి

24. సంకర జాతిమొక్క తన జనకమొక్కకంటే ఎక్కువగా ఉండే శ్రేష్ఠతను ఏమంటారు?

జ. సంకర తేజం (లేదా) హెటిరోసిన్

25. స్థానిక మొక్క విత్తనాలను పోగు చేయడాన్ని, భద్రపరచడాన్ని ఏమంటారు?

జ. బీజ పదార్థ సేకరణ

26. జన్యుశాస్త్ర పరంగా మొక్కల అభివృద్ధినేమంటారు?

జ. సస్యప్రజననం

27. సస్య ప్రజననం అంటే?

జ. మొక్కలోని వాంఛిత లక్షణాలను ఎంచి వాటిని బదిలీచేయడం

28. ఒక ప్రాంతంలో పెరగని మొక్కలను వేరే ప్రాంతంనుంచి తీసుకువచ్చి ప్రవేశపెట్టడం?

జ. పురస్థాపనం

29. సహజా వరణంను ప్రవేశపెట్టింది?

జ. డార్విన్

30. శుద్ధవంశ వరణంలో ఎన్నుకునే మొక్కల సంఖ్య?

జ. ఒకే మొక్క

31. తల్లిమొక్క నుంచి శాఖీయోత్పత్తి ద్వారా జన్యుపరంగా ఒకేలా ఉండే మొక్కల ఉత్పత్తి?

జ. క్లోనల్ వరణం

32. స్వపరాగ, పరపరాగ సంపర్కం జరుపుకునే మొక్కల్లో ఉపయోగించే పద్ధతి?

జ. సంకరణ పద్ధతి

33. ఓ జీవిలో అకస్మాత్తుగా అనువంశికంలో జన్యుపరంగా వచ్చేమార్పులు?

జ. ఉత్పరివర్తనాలు.

34. ఉత్పరివర్తనాల ఏజెంట్లను ఏమంటారు?

జ. మ్యూటాజెన్

35. స్థితికం అనే పదం సూచించేవి?

జ. క్రోమోసోమ్‌ల సంఖ్య

36. ఏ విధమైన శాస్త్రీయ నైపుణ్యం అవసరం లేకుండా ప్రకృతిలో బహుస్థితికాలు ఏర్పడితే వాటిని ఏమంటారు?

జ. ఆటోప్లాయిడ్స్

37. బహుస్థితికాన్ని ప్రేరేపించే రసాయనం?

జ. కొల్చిసిన్

38. విత్తన రహితమైన పుచ్చకాయలు, దానిమ్మ మొదలైనవి ఉత్పత్తిచేయడంలో ఆమోదయోగ్యమైనది?

జ. బహుస్థితికప్రజననం

39. వాంఛిత జన్యువులను పంటమొక్కల్లో జొప్పించడాన్ని ఏమంటారు?

జ. జెనెటిక్ ఇంజనీరింగ్

40. శాఖీయోత్పత్తి ద్వారా ప్రత్యుత్పత్తి జరుపుకునే మొక్కల్లో వీలయ్యే పద్ధతి?

జ. క్లోనల్ వరణం